హాస్యకథ :

# దయ్యం పట్టింది

—దేవరాజు మహారాజు

ఇదిగో... మావూరి ప్రక్కనే గోవులాపురమనే(గాడ్దులాపురమనుకున్నా!) అక్కడచ్చాం, నీలాగే(అంగీకాదా!) అదే మాట...అదే,తీరు అదేనడక... అసలు నేను ఆ పిలగాడేననుకున్నా!—నినుచూసి మొదలు...

అబ్బబ్బా! అర్ధగంటనుంచి వింటున్నా! ఒక్కముక్క మెదడుకెక్కనియ్యడంలేదు. దయ్యం... రాక్షసి ...పిశాచి...శాకినీ ...ఢాకినీ... ఇంకా,ఏళ్ళతకమో ఏదండకమో చదువు దామనిపించింది. అటువంటి పని నాకలవాటులేదుగనకా...వేరే తిట్లు నోటికి రావుగనకా. గట్టిగా అరవకూడదు గనకా. మనసులోనే మళ్ళీ దయ్యం, రాక్షసి,రక్కసి... శూర్పణకా...అంటూ అవేతిట్లు రిపీట్ చెయవలసొచ్చింది.

ఏమిటయ్యా! ఇంతకీ, ఇప్పుడేమిటి చదివేది?—ఆకుమడిచి, నోట్లో దూర్చుకుని పఅపఞానములు'... (తస్సాదియ్యా! మళ్ళీ మొదలుపెట్టింది ముచ్చట. నీ ముచ్చటమీద రాయిపడ, బండపడ—పండ్లుకొరుకు బుద్దేసింది. ఒక్కసారిగంతేసి, నోరు నొక్కుదామనిపించిది. ఎక్కడి ముసల్దిగా నాగండానికి అనుకున్నా!) ఏమిటయ్యా! నీక్కూడ చెవుడేమిటి? మాగుర్నాధం వున్నాడు చూడు, వాడుట్టిచెవిటిచవటఒకముక్క వినిపించుకోడు, గావుకేక లేస్తేగాని (ఇక తప్పదు దేముడా అనుకొని) మరే ..ఏంలేదండి. చదువుతున్నాను. బి యు. స్సీ. అన్నాను.

ఆఁ అంటే? బి య్యే. నా? ...మాగుర్నాధం... (ఛి...ఛీ. ఎక్కడి ఖర్మరాబాబు)కాదండి బియ్యే అంటేఆర్ట్సు ఇక బి ఎస్ సి ...(చెప్పనివ్వకుండా అందుకుని)

హో ఆట్సా! (దీర్ఘంతీస్తు)అంది

(అవ్, అట్సా, చపాతీసు, నీ ముఖం!)

ఆహా, తెలికడుగుతా (నీ డొట్లు తీర్చేసరికి నేను డైడే) మా గుర్నాధంలాగా వుద్యోగంచేస్తూ...... చదువుకోలేవయ్యా! మావాడుఎంతకష్టపడి.

అలా కాదండి! ఇంట్లోకూర్చుని చదవడానికి వీల్లేదు ఇది సైన్సు- అన్నాన్నేను.

అవేంట్లైనోస్...... నాకు తెలీదుగాని (కప్పలానోరొప్పలించి) మా గుర్నాధం ఎంతకష్టపడ్డాడని... అసలు వాడు గుండెగలమనిషి... వాడూ... (చెబుతూనేవుంది అప్పటినుండి ఇలా బాత్రికెట్లల్లో వ్రాసింది నేననుకుంటూనే వున్నాను! ఊఁ... అంటే గురునాధం, అసలు వాడంతటి అధముడు...ఛీ... మెట్రిక్ డజనుసార్లు... ఇంటర్ అరడజనుసార్లు, పరీక్ష కూర్చుని, ఇప్పుడైదేండ్లుగా ఇస్తున్నాడు బి ఏ అహో... అవ్వా నీకొడుకు తెలివినే వెరుగనెటే)

మొన్నేమయిందనుకున్నావ్ (నువ్ చచ్చావనుకున్నా!) కానూరెళ్ళానా! (కాట్లో కెళ్ళక పోయ్యావ్) అక్కడ మా పెద్దమ్మ వాళ్ళింటికెళ్ళాను (తద్దినం పెట్టడానికా!)... ఇంకా చెబుతూనే వుంది. నేమనసులో ఇవన్నీ అనుకుంటూనేవున్నా! ఏదోపరీక్షలు దగ్గరొచ్చాయ్. ఈ ప్రిపరేషన్ హాలిడేస్ లో ఎక్జామ్‌కు ప్రిపేరవుదామంటే... కాని స్తైగా! పక్కవాటాలోని ముసల్ది.

ఆవిడ తాతయ్యల పెళ్ళిళ్ళ దగ్గరున్నాండి, అమ్మమ్మల తద్దినాలవరకు... వ్ఛ... దీనిపిండాకూడు... దీనికితద్దినం జరగా... నాలిక పీకించ... మూతి కుట్టించ... త్వరలోమరోరూం చూసుకుంటేగాని, మోక్షం...లేకుంటే?)

ఏమిటయ్యోయ్ చెవులినబడవ్...? ఎమిటాపరధ్యాన్నం.

ముందుకొచ్చింది నాకు, (నా పరధ్యాన్నం ఎంచడానికి నీవెవత్తవే... మళ్ళీసారి మావాటాలోకి వచ్చావంటే నాబాటా షూతో దంచేను, జాగ్రత్త! అందామని, నోటిచివరిదాకా వచ్చినా, సభ్యత నే నాలిక నోలోని కేసుకున్నాను

నీలాగే మా గుర్నాధం పుట్టి పరధ్యానం మనిషి, ఇంట్లో వున్నంతసేపు నోరు మూసుకూర్చుంటాడు (నీలా గాడిదలా అరుస్తూ కూ రొచ్చె వాలి కాబోలు) లేకుంటే... వూరిమీదపడి తిరుగుతుంటాడు (నివు సామాన్యమా తల్లో...ఇక్కడివాటా వాళ్ళందరిమీద పడిచంపడంలే) ఈ పరధ్యాన్నం

[తరువాయి 22వ పుటలో]

# దయ్యం పట్టింది

[5వ పుటనుండి]

మనుషులదూస్తే పాతిపెట్టాలనిపిస్తుంది (అనవసరంగా అరచేవాళ్ళను చూస్తే ఉరితీయాలనిపిస్తుంది). ఎదుటివాళ్ళెంత వాగినా (చాటర్ బాక్సులా) ఒక్క ముక్క మాట్లాడదు.'

(ఛ...ఛ... నీకు దణ్ణం పెట్టడమేమిటి? అనుకుంటూనే)... బామ్మగారూ!... మీకో దణ్ణంపెడతా. తరువాత మాటలాడుకుందాం. చదువుకోవాలి... మా పరీక్షలు దగ్గరొచ్చాయి. అన్నాను.

అహా (...చదువుకో నాయనా చదువుకో... నీ చదువు చెడగొట్టడానికి నే నెవతిని (నాపాలిటి రాక్షసివి) పోతాలే! ఇప్పటికి అరడజనుసార్లు అన్నావు కదే...) ఎటూ పొద్దుపోక ఇటొచ్చాను. (నేనే దాపురించానా)

అమ్మమ్మమ్మ హాయ్య హూ (బరువైన కాయాన్ని కొంచెం లేపిందిరా, బాయన ఇవాలిటికి, మోక్షకాలం వచ్చినట్లే. అనుకోలేనంతలో ధభీలు మంది గుండె మళ్ళీ కూలబడిందేమిటి? ముసల్ది

"ఇదిగో అబ్బాయ్ ఐ.ఎఫ్.బి పరీక్షలయ్యాయా? (ఇదెక్కడిది? ఏదోవిని ఏదో అనడంలేదుకదా?)

ఐ.ఎఫ్.బి. అంటే ఏమటండీ?

"నీ తెలివిమండ! ఏమిటయ్యా నన్నడుగుతున్నావ్. చదువుకున్నోడివి"

ఆఁ కరెక్టు ఇనస్ట్యూట్ ఆఫ్ ఫ్రీ బార్కింగ్ గట్టిగానే అనేశా ముసలిదానికి ఇంగ్లీషురాదన్న ధైర్యంతో

ఏంది? బారుకింగా? అంటే బారు సబ్బుల కంపెనీయా?

పోతానన్ని, లేసి మళ్ళీ శిష్ట వేసిందేమిటి? ఖర్మ ఇది వచ్చిదయ్యం. భూత వైద్యుళ్ళొచ్చినా. మంత్రాలేసినా కదలదు వదలదు కొండనాలిక పీకేస్తే సరి వద్దు వద్దు వూరికే గూడ్సుబండిలా అరవగలదు. ఒకటేమార్గం పీకపిసికేస్తే గాని అంతె నాకు కోపం వచ్చింది కోపం!!! వొచ్చి ఊఁ వచ్చి అంతే ఏం చెయ్యలేక నేనుచచ్చి

ఊఁ దీర్ఘంగా నిట్టూర్చాను.

ఏమిటయ్యా యోగక్షేమా లడుగుదామని వస్తుంటా (నే చస్తుంటాగదే) ఈసారినుండి రానులే (నేరమ్మననులే)

అన్నట్టూ పరీక్ష లెప్పుడన్నావ్? నేనెప్పుడన్నానే నీతో

ఇంకో ఇవవై రోజు లున్నాయండి! అన్నాను

ఓహో- తలపూపుతూ (నీ పోజు పొయ్యిలో బెట్టు) అరెరె ఐడియా ఎగిరి గంతేశాను

ఏమిటయ్యా ఇంతలో కేమొచ్చె

ఏమిలేదండి. నేను మా ఫ్రెండింటికి వెళ్ళాలి, పనుంది (ఇలాగయినావదులుతుందేమోనన్న ఆశతో అన్నాను)

అలాగా! వెళ్లిలాలాయల వచ్చే వళకు ఇక్కడ్ళ పండుకుంటా -ఆవలిస్తూ కొంగు పరుస్తూనే వుంది,

నేనొచ్చేవరకు చాలా ఆలస్యమవుతుందండి- ఇబ్బందిగా అన్నాను

అయినా ఫరవాలేదులే, నేను తాళపడకుంటా

అబ్బెబ్బె, మీ కెందుకంత శ్రమ, పెద్దలు. నేను తాళం వేసుకు వెళ్తాలెండి?

తాళ మెందుకూ? అయినా మనిషి వున్నట్టుంటుందా? అందులో మాగది కొంచెం చిన్నగా వుంది. దానితోపాటు వెధవ నల్లులు ఒక్కటుకుక తియ్యనియ్యవు (అలాచెప్పు అందుకా ఈ వేషం నీతోనే చస్తుంటే ఇక నల్లులెగబడితే ఇకసరే ఏడుపొచ్చింది ఏంచేయాలి తలగోక్కుని నెత్తిపీక్కుని పళ్ళికిలించి ఉహు ఉహు అనుకుని కాళ్ళనేలకేసి బాదుకుని ఏడవలేక నవ్వురాక చికాకుపడి చీదరించుకుంటూ టక టక రెండు మొట్టికాయ లేవేసా నా నెత్తిమీద అయిడియా వండరఫుల్ మార్వెలస్)

"శ్రీ అంజనీయం ప్రసన్నంజనీయం ప్రభాదివ్యకావ్యం ప్రకీర్తి ప్రదాయం భజే వాయుపుత్రం భజే వాలగాత్రం భజే హంపవిత్ర, భజే భంభం భభం (వెధవ మెదడుకు దండకము సరిగా రాలేదే)

(సశేషము)



శ్రీ మారుతీప్రసన్న
మీ భవిష్యత్తు తెలుసుకోండి
అన్నివిధములైన ప్రశ్నలకు
జ్యోతిష విషయములకు
ఈ క్రిందివారిని సంప్రదించండి
జ్యోతిష ప్రశ్నా
సాముద్రిక విశారద
కె.యస్. అనంత
పాడిత్తాయి
ఫోన్ : 6159!
గాయత్రి భవన్ ఎదుట బిల్డింగ్
దీపక్ మహల్ వెనుక
నారాయణగూడ
హైదరాబాదు.